నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 99 | బుధవారం, 4 సెప్టెంబర్ 2024 | పేజీలు - 6 వెల : 3/-




## బ్రూనై పర్యటనతో ప్రధాని మోదీ రికార్డ్..

## ఘన స్వాగతం పలికిన క్రౌన్ ప్రిన్స్




భారత ప్రధాని నరేంద్ర మోదీ బ్రూనై పర్యటనలో ఉన్నారు. బ్రూనై సుల్తాన్ హాజీ హసనల్ బల్కియా ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఇక్కడికి చేరుకున్నారు. బ్రూనై పర్యటన చేసిన మొదటి భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. క్రౌన్ ప్రిన్స్ అల్-ముహతాది ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. భారత ప్రధానిగా తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదే కావడం విశేషం. ప్రధాని నరేంద్ర మోదీ నేటి నుంచి మూడు రోజులపాటు బ్రూనై, సింగపూర్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ప్రధాని మోదీ బ్రూనైలో పర్యటిస్తారు. భారత ప్రధాని బ్రూనైలో పర్యటించడం ఇదే తొలిసారి. భారత్ %-% బ్రూనై మధ్య దౌత్య సంబంధాలు 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన కొనసాగుతోంది. బ్రూనై పర్యటన అనంతరం ప్రధాని మోదీ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్ ప్రధాని ఆహ్వానం మేరకు ఆయన ఆ దేశాన్ని సందర్శించనున్నారు.

## ఈ రెండురోజులు

## భారీ వర్షాలు..




రాష్ట్రంలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రుతుపవన ద్రోణి జైసల్మేర్, ఉదయ్‌పూర్ అల్పపీడనం కేంద్రంగా.. పశ్చిమ విదర్భ, రామగుండం, కళింగపట్నం, ఆగ్నేయ దిశగా తూర్పు బంగాళాఖాతం మీదుగా వెళ్తుందని, సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల మధ్య ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. కోస్తాంధ్ర, యానాం వరకు విస్తరించి ఉందని తెలిపింది. గురువారం వరకు పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది.

## గ్యాస్ వినియోగదారులకు షాక్.. పెరిగిన ధర



కమర్షియల్ గ్యాస్ వినియోగదారులకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు షాక్ ఇచ్చాయి. 19 కేజీల ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను రూ.39లు మేర పెంచాయి. ఈ మేరకు సెప్టెంబర్ 1 న ధరలను సవరించాయి. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి రానున్నాయి. 14 కేజీల గృహ వినియోగ గ్యాస్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ రేట్లను సవరించడం వరుసగా ఇది మూడోసారి.

## గొప్ప మనసు చాటుకున్న మహేశ్‌బాబు..

## తెలుగు రాష్ట్రాల సీఎంఆర్‌ఎఫ్‌కు

## రూ.కోటి విరాళం

## పలువురు అధికారులను

## ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి.



వాస్తవ తెలంగాణ న్యూస్ : మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరదలు పోటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న 40 కుటుంబాలను పోలీసులు కాపాడారు.. వారిని సకాలంలో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.. అంతేకాకుండా.. చాలా మందికి ఆహారం సమకూర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశంసించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినందించారు సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. సహాయక చర్యల్లో ప్రధాన పాత్ర వహించిన పోలీసులను రేవంత్ రెడ్డి ప్రశంసించారు.



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ అతాలకుతలమయ్యాయి. భారీ వర్షాలకు వరద పోటెత్తింది. వరదకు తెలంగాణలోని ఖమ్మంతో పాటు ఏపీలోని విజయవాడ సహా పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు చేరింది. దీంతో జనమంతా ఉన్న ఇండ్లను వదిలి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బయటపడ్డారు. తినేందుకు సరైన తిండి, తాగేందుకు నీరు లేక అల్లాడుతున్నారు. మరో వైపు వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు టాలీవుడ్ నటీనటులు ముందుకువచ్చారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రాలకు రూ.50లక్షల చొప్పున రూ.కోటి విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే తాజాగా సూపర్‌స్టార్ మహేశ్ బాబు సైతం వరద బాధితులను ఆదుకునేందుకు తనవంతుగా రూ.కోటి విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రెండు రాష్ట్రాల సీఎంఆర్‌ఎఫ్‌కు రూ.50లక్షల చొప్పున విరాళం ఇస్తున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలు వరద పరిస్థితిని నుంచి త్వరగా కోలుకోవాలని.. కష్ట సమయంలో సమాజానికి తమవంతుగా సహాయపడాలని ట్వీట్ చేశారు. ఇప్పటికే నందమూరి బాలకృష్ణ రెండు రాష్ట్రాలకు రూ.50లక్షల చొప్పున విరాళం ప్రకటించారు. అలాగే, డైరెక్టర్ త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్ రాధాకృష్ణ, ఎస్ నాగవంశీ రూ.50లక్షలు, హీరో జొన్నగడ్డల సిద్ధు రూ.15లక్షల చొప్పున, విశ్వక్‌సేన్ రూ.5లక్షల చొప్పున ప్రకటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏపీ సీఎం సహాయ నిధికి రూ.కోటి, అశ్వనీదత్ రూ.25లక్షలు, నటి అనన్య నాగళ్ల రూ.5లక్షలు విరాళం ప్రకటించారు.

# గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి: అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 3 (వాస్తవ తెలంగాణ ): గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును మంగళవారం కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ,ఈ.ఈ. నాగేందర్ ,డిఈ నిఖిల్ రెడ్డి ,బాకారం లక్ష్మణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,ఆగం రెడ్డి ,మార్తం ఉపేందర్ రెడ్డి ,పాలడుగు లక్ష్మణ్ ,సుంకు శేఖర్ రెడ్డి ,షాగా శ్రీధర్ ,సందీప్ ,భాస్కర్ ,సతీష్ గౌడ్ ,మంద మురళి కృష రెడ్డి ,గొరిగ మహేష్ ,నాగూర్ బాషా ,అమర్ ,సత్యం ,జిల్లు ,సాయి గౌడ్ ,తెల్కల రాజ్ రెడ్డి ,తెల్కల సుధాకర్ ,పంగ దుర్గ రెడ్డి ,పిల్లి రవి



# జోనల్ కమిషనర్ కు మట్టి విగ్రహాన్ని అందజేసిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు





ఉప్పల్, సెప్టెంబర్ 3( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి సమక్షం లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు మట్టి గణేష్ విగ్రహాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ గారు, నూతన అధ్యక్షులు జెట్ట కిషోర్ , మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, కుడుముల ప్రదీప్ రెడ్డి, ఏమండ్ల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలి





**– భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్**

ఉప్పల్, సెప్టెంబర్ 3 ( వాస్తవ తెలంగాణ ): గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్ సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండపనిర్వాహకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యధర్శి రావినూతల శశిధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలను ఐక్యతతో, భక్తిభావంతో నిర్వహించి ఆధ్యాత్మికతను పెంపొందించాలన్నారు. పాశ్చాత్య సంస్కృతికి దూరంగా ఉంటూ భక్తి, భజనలతో పవిత్రంగా ఉత్సవాలు నిర్వహించి హిందువుల ఐక్యతను చాటి చెప్పాలన్నారు.మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చాటేలా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ధర్మాన్ని కాపాడుకుంటూ ఆధ్యాత్మికతను, భక్తిభావాన్ని పెంపొందించేందుకు అంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితిని స్థాపించి నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, సామూహిక నిమజ్జన ఊరేగింపులు ఘనంగా నిర్వహించేలా కృషి చేసిన ఘనత టైగర్ ఆలె నరేంద్రదేనని గుర్తు చేశారు. భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధిదులుగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వినర్ రేవెల్లి రాజు ,కో-కన్వినర్లు గోనె శ్రీకాంత్ ,ఫణీందర్ , ఈ.రమేష్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ ఇంచార్జ్ కంచర్ల భరత్ రెడ్డి , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ డివిజన్ కన్వీనర్ అరటికాయల వంశీ కో-కన్వినర్లు గౌరిగె శ్రీకాంత్ ,ఉప్పు శంకర్ గుప్తా ,ఈగ నవీన్ ,గంగీలపురం కార్తిక్ ,శ్రీదర్ గుప్తా ,నామా కార్తిక్ , బోరంపేట మురళీకృష్ణ,సంతోష్ రెడ్డి ,సింగారం కార్తిక్ మండపనిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం కోసం చెరువులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, సెప్టెంబర్ 3 (వాస్తవ తెలంగాణ ): వినాయక చవితి నిమర్జన ఏర్పాట్ల కోసం కాప్రా చెరువులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కుషాయిగూడ సీఐ అంజయ్య లు చెరువులను పరిశీలించారు. కాప్రా చెరువులను పరిశీలించి వినాయక నిమర్జననానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని అధికారులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసిని అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ సెప్టెంబర్ 03, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ :

ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కె. విజయ %ఖ/శీ% శంకర్ కి ఆరోగ్యం బాగలేనందున,కాంగ్రెస్ నాయకులు విషయం తెలుసుకొని స్పందించి వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి చెరవానిలో మాట్లాడుతూ శాస్త్ర చికిత్స గురించి తెలుపగానే ఆయన వెంటనే స్పందించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి 2,50,000 రూపాయలు ఇప్పించడం జరిగింది. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు

# రామాంతపూర్ సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





రామంతాపూర్, సెప్టెంబర్ 3 ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్, కేశవ పటేల్ దృష్టికి తీసుకువెళ్లారు. రామంతాపూర్ డివిజన్ కి సంబంధించి బిటి రోడ్ ఏ డి ఆర్ ఎం గల్లి నుంచి ఒల్డ్ రామాంతపూర్ వరకు బిటీ రోడ్ మంజూరు చేయాలని సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులు జోనల్ కమిషనర్ హేమంత్ పటేల్, ఎస్ ఈ అశోక్ రెడ్డి తో ఎమ్మెల్యే మాట్లాడారు. సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే నాకిష్టం: పుల్లూరి ఉపేందర్ గుప్త

**విద్యార్థినుల చదువులకు పుల్లూరి ఉపేందర్ గుప్త ఆర్థిక సహాయం విద్యార్థినులకు రూ.20వేల అందజేత**



ఎల్బీనగర్ సెప్టెంబర్ 03 ఆర్టీఐ, న్యూస్: హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ పీ అండ్ టీ కాలనీకి చెందిన కరాటే మాస్టర్ తీగల శ్రీనివాస్ కిడ్నీలు చెడిపోయి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ బంజారా-320డీ రీజియన్ చైర్ పర్సన్ లయన్ పుల్లూరి ఉపేందర్ గుప్త, లయన్స్ క్లబ్ సభ్యులు జె.మురళీకృష్ణలు ముందుకు వచ్చారు. శ్రీనివాస్ ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పుల్లూరి ఉపేందర్ గుప్త మాట్లాడుతూ బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తూ, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా తీగల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా ఆయన పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు, నూతన వస్త్రాలు, నగదును తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేమని వివరించారు. దాతల నుండి ఎలాంటి సహాయ సహకారాలు తీసుకోకుండానే తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. పేదలకు సేవ చేయడం తనకు ఇష్టమని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు పుల్లూరి చరణ్ కుమార్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పేదల కడుపు నింపుతున్న పుల్లూరి ఉపేందర్ గుప్త తన తల్లి జ్ఞాపకార్థం పుల్లూరి ఉపేందర్ గుప్త పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ ను స్థాపించి తద్వారా హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ తదితర ఆస్పత్రిల వద్ద వందలాది మంది పేదలకు, రోగుల బంధువులకు ప్రతినిత్యం అన్నదానం చేస్తున్నారు. దీంతో పాటు కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన వందలాది మంది స్వాములకు మండల కాలం పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరి ఉపేందర్ గుప్త చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు ఆయనకు సేవా పురస్కార అవార్డులను సైతం అందజేశాయి. పుల్లూరి ఉపేందర్ గుప్త సేవలను పలువురు కొనియాడారు.

# మెదక్ రైల్వే స్టేషన్ వద్ద అద్వాన్నంగా మారిన రోడ్డును బాగుచేయండి: మెదక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మంగళవారం మెదక్ రైల్వే స్టేషన్ వద్ద బైపాస్ రోడ్డు అద్వాన్నంగా తయారైందని మెదక్ లారీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ రైల్వే స్టేషన్ కు యూరియా వ్యాగిన్ దిగుమతి కోసం మెదక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నుండి లారీల ద్వారా గోదాంకు తరలించడంలో మెదక్ రైల్వే స్టేషన్ వద్ద బైపాస్ రోడ్డు అద్వాన్నంగా తయారైందని, మోకాలి లోతు గుంతలతో లారీల నడపడానికి డ్రైవర్లు జంకుతున్నారని పేర్కొన్నారు. ఈవిషయమై మెదక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరిఫ్ మాట్లాడుతూ మెదక్ పట్టణములోని రైల్వే స్టేషన్ బైపాస్ రోడ్డు గుంతలతో లారీలు రిపేర్లకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు రైల్వే శాఖ జీఎంకు, డిఎంకు వినతిపత్రాన్ని ఇచ్చినప్పటికీ ఫలితం లేదన్నారు. రహదారి బాగాలేక రిపేర్లు ఎక్కువ అవుతున్నాయని ప్రభుత్వం ఇచ్చే లారీ కిరాయి లారీలకు సరిపోతుందని ఆవేదన చెందుతున్నారు. మా ఓనర్లు ఫైనాన్స్ ద్వారా లారీలు కొనుగోలు తెచ్చుకున్నారని ఇప్పుడు బ్యాంకు బకాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరం రైల్వే వ్యాగిన్ ద్వారా యూరియా రావడం జరుగుతుందని, యూరియా సరఫరాలో రోడ్డు బాగలేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తక్షణమే రహదారి బాగుచెయ్యాలని అరిఫ్ డిమాండ్ చేశారు. ఈవిషయం పై



గంతలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని రహదారి బాగుచెయ్యాలని కోరామని తెలిపినప్పటికి ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిందని చెప్పారు. ప్రస్తుత ఎంపీ ఎం.రఘునందన్ రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులు చొరవ తీసుకొని రైల్వే అధికారులతో మాట్లాడాలని మెదక్ ఓనర్స్ లారీ అసోసియేషన్ తరపున కోరుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మెదక్ లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్,మున్న సెక్రటరీ క్యాషియర్ నాయిమొదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన క్షేత్ర నిర్మాణ ట్రస్ట్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేతలు.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట



పట్టణం న్యూఢిల్లీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్ కరపత్రాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేతల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ యొక్క స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్ర నిర్మాణంలో భాగంగా కరపత్రములను ఆవిష్కరించిన సమావేశంలో భాగంగా బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిశర వేగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి పనులు జరుగుటకు భారతదేశ ప్రజలు నలుమూలల నుండి భాగస్వాములై స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చే దిశలో ముందుకు వెళ్లాలని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతిని నిర్మూలించడానికి చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. త్వరలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రజాస్వామ్య విలువలు తెలవకుండా, స్వాతంత్ర సమరయోధుల విలువలు తెలియకుండా మూర%ంత్వంగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డ కొందరు నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు జైలు పాలవడం ఖాయమని సంబంధిత ఆధార పూరితమైన పత్రికా నివేదికలను దృష్టిలో ఉంచుకొని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్రస్థాయి స్వాతంత్ర సమర-యోధుల ఆశయాలను నెరవేర్చుటలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రముఖ కీలక కాంగ్రెస్ పార్టీ రాజకీయ నేతలు మైనంపల్లి హనుమంతరావు, మధుయాష్కి గౌడ్, మహేష్ గౌడ్, తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వివిధ పార్టీల ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు వెన్నంటూ ఉండి క్షేత్రస్థాయి అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేతలు, వివిధ సంఘాల నుండి ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అడ్డాలో అడుగా

**కాంగ్రెస్ పార్టీ ఆగడాలు దాడులు**



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: ఖమ్మం పర్యటన లో హరీష్ రావు బృందం పై దాడుల సంఘటన ను ఖండించిన బి ఆర్ ఎస్ నేతలు. వరదల సమయంలో ప్రతిపక్షం పాలకపక్షం అని చూడకుండా కలిసి పని చేయాలి కానీ. ప్రతిపక్షం సహాయం చేస్తుంటే అధికార పార్టీ అడ్డుకోవడం, దాడులు చేయడం ఏంటని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి మండిపడ్డారు.. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, నాయకులతో కలిసి వారు మాట్లాడారు.. ఖమ్మంలో వరద బాధితులకు సహాయం చేయడానికి వెళ్ళిన మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్, సబిత ఇంద్రరెడ్డిల వాహనాలపై రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య అన్నారు..వరదలతో మూడు రోజులుగా అల్లాడుతున్న ప్రజలకు ప్రధాన ప్రతిపక్షం సహాయం చేస్తే వరదల గురించి పట్టించుకోని మంత్రులకు చెడ్డపేరు వస్తుందనే అక్కస్సుతోనే దాడులు చేశారని ఆరోపించారు. బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న గత పది సంవత్సరాలలో ఇలాంటి ఘటనలు ఏనాడు చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులకు, కాంగ్రెస్ నాయకులకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా. ప్రతిపక్షం పై కక్ష తీర్చుకోవడం మాని వరదలతో అల్లాడుతున్న పేదల కష్టాలు తీర్చాలన్నారు. మాజీ మంత్రుల మీద జరిగిన దాడిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులు, ప్రతి దాడులు సంస్కృతి కాదని. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలే కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు అరవింద్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మోహిజ్, సాయి ప్రేమ్, భాస్కర్, రవి పలువురు పాల్గొన్నారు.

# అన్న చెల్లెలు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆర్థిక సహాయం



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో : ఒకే కుటుంబానికి చెందిన అన్న చెల్లెలు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ తెలిపారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో సంవత్సరం క్రితమే తల్లి శ్యామల అనారోగ్యంతో మృతి చెందడం, ఇప్పుడు అన్న రమేష్ చెల్లెలు కళ్యాణి ఒకేరోజు ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం చాలా బాధాకరం. ఒకే కుటుంబంలో అన్న చెల్లెలు ఇద్దరు ఒకేసారి మృతి చెందడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని విషాదకరమైన పరిస్థితికి తెచ్చిందన్నారు. వారి కుటుంబంలో ఐదుగురు సభ్యులకు ఇప్పుడు కిష్టయ్య, పెద్ద కుమారుడు మహేష్ ఇద్దరు మాత్రమే మిగిలారని, ఇలాంటి హృదయ విషాదకరమైన సంఘటన ఏ కుటుంబానికి రాకూడదని శోకతప్త హృదయంతో పేర్కొన్నారు. వీరి మృతితో ఇందుప్రియాల్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నదని, కుటుంబ సభ్యుల రోదనలు చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. రమేష్, కళ్యాణి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కిష్టయ్య కుటుంబానికి తమ వంతు సహకారంగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గండిపడ్డ పెద్ద చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువుకు గండి పడి దాదాపుగా 200 ఎకరాల వరకు వరి పంట నీట మునిగింది అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. లిగండిపడ్డ పెద్ద చెరువును నీట మునిగిన వరి పొలాలను మంగళవారం పరిశీలించి నష్టపరిహారం కింద తక్షణమే ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుకు బుంగ పడినప్పుడు ముందస్తు చర్యలు చేసి ఉంటే ఇంత పెద్ద మె-ంత్తంలో విపత్తు జరిగి ఉండేది కాదన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన ప్రభుత్వం మొద్దు నిద్రపోవడం వలన రాష్ట్రంలో 32 మంది చనిపోయారు అన్నారు. అల్పపీడన ప్రభావం వల్ల రాష్ట్రంలో ఆస్తి నష్టం, పంట, ప్రాణనష్టం జరుగుతున్న అవేమి పట్టించుకోకుండా ప్రభుత్వం ప్రతిపక్షాలను తిట్టడంలో మునిగిందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏ విధంగా వరద బాధితులను అదుకుందో అదేవిధంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏడుపాయల టేకుల గడ్డ వద్ద పదిమంది చిక్కుకుంటే హెలికాప్టర్ తెప్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించామని గుర్తు చేశారు. కానీ చెరువు కట్ట తెగిపోయి వందల ఎకరాలు నీట మునిగి పోతే కూడా ప్రజలను పట్టించుకున్న నాధుడే లేరు అన్నారు.



తెగిపోయిన ఘనపూర్ పెద్ద చెరువు కట్టకు ఇసుక బస్తాలు వేసి నీటిని ఆపాలని కట్టను పునరుద్ధరించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే గ్రామస్తులతో తెగిన కట్టను పూడ్చుకుంటామని చెప్పారు. వీరి వెంట హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా పహవేలీ రావు,నరేందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# చీడ పురుగుల నుంచి పంటలను కాపాడండి

**గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందు మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: బ ం గా ళా ఖా త ం లో ని అల్పపీడనంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంట పొలాలకు చీడపీడలు వ్యాపించే అవకాశముందని, కావున జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది రైతులకు తోడుగా పొలం బాట పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కోరారు. ఎడతెరిపి లేకుండ జోరుగా కురుస్తున్న వర్షాలతో పంట చీడపీడలు ఆశించడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందనీ. పంట యా-జమాన్యంలో రైతులు నష్టపోకుండా ఉండడం కోసం వ్యవసాయ శాఖ అధికారులు రైతు పొలాలను పరిశీలించి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని సూచించారు. తద్వారా చీడపీడల ఉధృతి పంటలు నష్టపరచకముందే రైతులు జాగ్రత్తలు తీసుకునే అవకాశముంటుందని, పంట నష్టపోకుండా రైతులకు తగు సూచనలు అందజేయడం ద్వారా రైతు సరి అయిన యాజమాన్య పద్ధతులు పాటించి పంట సాగులో అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. కావున ఆ దిశగా క్షేత్రస్థాయిలో సిబ్బంది పంట పొలాలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్ సరైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నా అన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం ఎస్పి రుపేష్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పెట్టి పూజించాలని ఎస్పీ రూపేష్ తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో తయారుచేసిన వినాయక విగ్రహాలను మంగళవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వాసవి మాలయసంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం వారికి అభినందనల తెలిపారు, వాసవి మాయలు సంస్థ ద్వారా వినాయక చవితికి 5000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తామని సంస్థ వ్యవస్థాపకులు తోపాజీ కృష్ణ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను స్పష్టంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క



కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు అనంతకృష్ణ, కోశాధికారి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి



**వినాయక చవిత ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా పగడ్బందీగా చర్యలు. రెవెన్యూ, పంచాయితి కార్యదర్శుల ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించి భక్తులు బాధ్యతాయుతంగా పూజించాలి. జిల్లాలో గణేష్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించడానికి సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మంగళవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణపై పోలిస్, రెవెన్యూ, పంచాయితి రాజ్, విద్యుత్, మున్సిపాల్టీ, మత్స్యశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించి భక్తులు బాధ్యతాయుతంగా పూజించాలని ఆయన కోరారు. మట్టి వినాయకులను నెలకొల్పి పూజించడం తో పర్యావరణానికి మేలు కలుగుతుందన్నారు. ఉత్సవాల సమయంలో ప్రథమ చికిత్స కోసం అంబులెన్సులు ఏర్పాటు చేయాలని వైద్యశాఖకు సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అధికారులు నిమజ్జనానికి ఉత్సవ కమిటీలతో సమన్వం చేసుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణపతి నిమజ్జనం జరిగే చెరువులు, వాగులు, గోదావరి నది వద్ద పోలిస్ శాఖ తరుపున పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరం మేరకు తాత్కాలిక సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. మత్స్య శాఖ ద్వారా గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా గణపతి మండపాలకు విద్యుత్ అనుమతులు జారీ చేయాలని, విద్యుత్ తీగలు కింద, విద్యుత్ స్తంభాలు ప్రక్కన మండ్పాలను ఏర్పాటు చేయకుండా నియంత్రణ చేయాలని అన్నారు. జిల్లాలో వినాయక ప్రతిమలు నిమజ్జనం జరిగే చోట క్రేన్ లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని మండపాల నిర్వాహకులకు నిమజ్జన ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యర్ధాలు వేసేందుకు తప్పని సరిగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లాలో



వినాయక చవితి (గణేష్ చతుర్థి) వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు తమ తమ ప్రాంతాల్లోని గణేష్ ఉత్సవ కమిటీలకు సహకరించాలని. అనంతరం మట్టి వినాయకులను నెలకొల్పి పూజించడం తో పర్యావరణానికి మేలు అనే నినాదంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ, ఉదయ్ కుమార్ మెదక్ ఆర్ డి ఓ రమాదేవి తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, సంబంధిత పోలీస్ రెవిన్యూ ఇరిగేషన్ ఎలక్ట్రిసిటీ మునిసిపల్, పంచాయతీ సంబంధిత శాఖల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అయినా తండాలో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న హైడ్రా



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: అమీన్ పూర్ మండలం ఐలాపూర్ తండాలో 119 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను హైడ్రా ఆధ్వర్యంలో మంగళవారం తొలగింపు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో జెసిబి లతో అక్రమ కట్టడాల తొలగింపు వేగవంతంగా చేస్తున్నారు. కొందరు స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అక్రమ కట్టడాలు పూర్తిగా తొలగిస్తామని తహసిల్దార్ తెలిపారు.

# అధిక వర్షాలు కారణంగా యుద్ధ ప్రాతిపదికన నష్టాలను అంచనా వెయ్యాలి.

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మంగళవారం అకాల వర్షాలు వరదలతో జిల్లాలో ఏర్పడిన నష్టాలను క్షేత్రస్థాయిలో హవేలి ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తాండ బ్రిడ్జ్ వరద నీటితో కోతకు గురైన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు వలన జిల్లాలో ప్రజలు ఎటువంటి అసౌకర్యానికి లోను కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నష్టాలను అంచనా వేస్తున్నారని చెప్పారు. కోతకు గురైన బ్రిడ్జ్ వర్క్ ను పాత కాంట్రాక్టర్ను తొలగించి, టెండర్ పిలిచి కొత్త కాంట్రాక్టర్ ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని. రోడ్డు మరమ్మతులు విషయంలో వర్షాలు తగ్గిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉపయోగంలోకి తీసుకురావాలని పంచాయతీరాజ్ %జు.జు% నరసింహులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు వరదల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు



కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన మేరకు వివిధ శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించుకుని ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించి ప్రజలకు సహాయ సహకారాలు అందించారని చెప్పారు .ఆస్తి నష్టం పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ పంచాయతీరాజ్ %జు.జు% నరసింహులు, డి ఈ పాండురంగారావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతులనే పూజిద్దాం.

**వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్. అన్నారు.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల మరియు సహజ రంగులు ఉపయోగించి త-యారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, , పర్యావరణ శాస్త్రవేత్త. ,%%. రవీందర్, కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యలయం, ఆర్.సి.



పురం మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: కనీస వేతనం .26,000/- లు పిఎఫ్, ఇఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి. సిద్ధిపేట జిల్లా తిమ్మాపూర్,రామక్కపెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు సిఐటియు ఆద్వర్యంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.అనంతరం సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కంపెల్లి భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు ఇవ్వాలని ఆశా యూనియన్ (సిఐటియు) ఆలిండియా కమిటీ నిర్ణయించిందనీ.ఇందులో భాగంగా ఈ వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పని చేస్తున్నారనీ గత 30 సంవత్సరాల నుండి ఈకమ్యూనిటీ హెల్త్ వర్కర్స్,గత 20 సంవత్సరాల నుండి ఆశాలు ఎన్ ఎచ్ ఎం స్కీంలో భాగంగా పనిచేస్తున్నారనీ వీరంతా మహిళలు,బడుగు బలహీన వర్గాలకు చెందినవారన్నారు. నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలిందిస్తున్నా.ఇప్పుడు ప్రజలకు వస్తున్న సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో, ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారనీ ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికీ గుర్తించడం లేదనీ విమర్శించారు.45,46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం, 26000వేల రూపాయాలు పిఎఫ్, ఈఎస్ఐ సామాజిక భద్రత తదితర సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం దేశానికే అవమానకరమని మండిపడ్డారు.అన్నిరకాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలనీ,ఆశాలకు పని భారం తగ్గించాలనీ పారితోషికం లేని పనులు చేయించకూడదనీ డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు గ్రాట్యుటీ వర్తింపజేస్తూ ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలకు కూడ వర్తింపచేయాలనీ 6 నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలనీ, 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు,మెడికల్ సెలవుల కోసం ఖచ్చితమైన నిబంధనలు రూపొందించాలనీ కోరారు. విధుల కోసం ఆశాలకు ప్రయాణ ఖర్చులను వాస్తవ రూపంలో చెల్లించాలనీ యూనివర్సల్ హెల్త్ కేర్ హక్కు కోసం చట్టాన్ని అమలు చేయాలి, బడ్జెట్లో ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలనీ, ఆరోగ్యం (ఆసుపత్రులతో సహా) వంటి అన్ని ప్రాథమిక సేవల ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లను ఉపసహరించుకోవాలి. ఆశాలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు మంజుల,భాగ్యలక్ష్మి,శారద, పద్మా, సంతోష, లత, శ్యామల, భారతమ్మ,లత, దేవలక్ష్మి , వసుందర, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మేడ్చల్ రూరల్ సంయుక్త, సెల్స్ కర్యశాల సమన్వయ కమిటీ. పాల్గొన్నా జాతియా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు,గొలిమధుసూధన్ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బిజెపి రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు వేంగల మధు-సూదన్ మరియు కౌన్సిలర్ యలక్ష్మి,నాగారం మున్సిపాలిటీ బిజెపి మహిళా నాయకులు శైలజా.. మేడ్చల్ జిల్లా రూరల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక యజ్ఞంగా విజయవంతంగా నిర్వహించి ఆదిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించి పార్టీ కార్యక్రమం లో భాగస్వామ్యులను చేస్తామన్నారు. జతీయా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు మధుసూదన్ మాట్లాడుతూ బిజెపి పార్టీ వెనక బడిన వారికీ, బడుగు బలహీనర్గాలకు, కిందిస్థాయి వారికీ ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బిజెపి పార్టీ.కుటుంబ పాలనా లేని పార్టీ బిజెపి పార్టీ.కష్టబడ్డ ప్రతి కార్యకర్త నూ ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బిజెపి పార్టీ.ఒకప్పుడు నరేద్రా మోడీ కూడా ఒక అర్ యస్ యస్ కార్యకర్త గా పార్టీ లొకి వచ్చి ఈ రోజు ప్రధానిగా చేసినా పార్టీ బిజెపి పార్టీ అనీ జతియా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ తెలిపారు. కాబట్టీ ప్రతీ కార్యకర్త నిక్కచ్చితంగా పని అధికంగా సభ్యత్వం చేయించాలని తెలిపారు.యువ మోర్చ , ఒబిసి,దళిత, ఏస్టీ, వివిధ నాయకత్వ లా వారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించి పార్టీ ని బలోపితం చేయాలని, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రాంరెడ్డి తెలిపారు.దేశం లోనే అతి పెద్దా పార్టీగా బీజేపీ నాయకత్వం అవతరించింది. ప్రపంచం లోనే ప్రజలకూ,అద్భుతమైన పరిపాలన అందించే విధంగా బిజెపి పార్టీ ప్రభుత్వంన్ని ముందుకు నడుస్తుంది అని అధ్యక్షులు అన్నారు. సంయుక్త మోర్చలా, సెల్స్ లా వారిగా జిల్లా నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో పని చేస్తే ప్రతి ఒక్కనాయకుణ్ణి, కార్యకర్త నూ పార్టి గుర్తిస్తుంది అని జిల్లా అధ్యక్షులు తెలిపారు.

# జాబ్ మేళా అనూహ్య స్పందన తార ప్రభుత్వ కళాశాలలో

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఈ డి సి, ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎంఆర్ఎఫ్ సంగారెడ్డి వారి సహకారంతో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఏఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు ఈ జాబ్ మేళాలో 108 మంది పాల్గొనగా వందమందికి ప్లేస్మెంట్ లభించిందని ఈ ప్లేస్మెంట్ 100% జరగడం కళాశాలలో మొదటిసారి అని భవిష్యత్తులో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఈ జాబ్ మేళాలో ఎంఆర్ఎఫ్ యాజమాన్యం తరఫున హెచ్ఆర్ మేనేజర్లు రఘురాం రమేష్ కుమార్ మరియు ప్రొడక్షన్ ఇంచార్జ్ అజయ్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ సదయ్య కుమార్




తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదువుకోవాలి అన్నందుకు విద్యార్థిని ఆత్మహత్య



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పిల్లలు బాగా చదవాలని ప్రతి ఒక్క తల్లి తండ్రులు కోరుకుంటారు.కానీ అమ్మాయికి అదే శాపంగా మారింది. తూప్రాన్ పట్టణ పరిధి ఆబోతుపల్లికి చెందిన పదవతరగతి విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నక్కపల్లి మహేందర్ కూతురు శృతి (15) తూప్రాన్ హైస్కూల్లో పదోతరగతి చదువుతోంది. ఈరోజు మధ్యాహ్నం మహేందర్ మంచిగా చదువుకోవాలని చెప్పి.. గేదలు మేపేందుకు వెళ్లాడు. బాగా చదువుకోవాలని చెప్పినందుకు ఇంట్లో ఉరేసుకుని శృతి ఆత్మహత్య చేసుకుంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యారంగంపై నిర్లక్ష్యం చూపుతున్న ప్రభుత్వం ఏబీవీపీ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:




విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏబీవీపీ సంగారెడ్డి నగర కార్యదర్శి మహేష్ అన్నారు. సంగారెడ్డి లోని సంఘ భవనంలో కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వవలసిన ఉపకార వేతనాలు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువుకునే విద్యార్థులపై చిన్నచూపు చూపిస్తున్న ప్రభుత్వంపై అసాధారణ వ్యక్తం చేశారు. నీటి విద్యార్థులే రేపటి పౌరులు అని చెప్పుకునే రాజకీయ నాయకులు విద్యారంగంపై నిర్లక్ష్యం చెబుతున్నారని ఇలాంటి ధోరణి ఉండకూడదని విద్యార్థుల పట్ల ఎంతో కృషితో పట్టుదలతో ఉన్నటువంటి విద్యార్థులకు ముందు చూపు చూపించాలని ఆయన తెలిపారు. ఎక్కడెక్కడో కడుతున్న పా-ఠశాలకు అనుమతులు ఇస్తారు కానీ చదువుకునే విద్యార్థులకు నిర్లక్ష్యంగా ఉపకార వేతనాలు ఆపివేయడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. పాఠశాలలలో వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు, అలాగే హాస్టల్లో చదువుతున్నటువంటి వసతులను కూడా మెరుగుపరచాలని తెలిపారు. హాస్టల్లో అయితే విద్యార్థులకు కనీస వసతులు కూడా కరువయ్యాయి , పాఠశాలలో బాత్రూంలో గాని హాస్టల్లో బాత్రూంలో గానీ లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులపై నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులకు అందవలసిన విత్తనాలు అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆస్తులు కన్వీనర్ తానాజీ, కార్యాలయ కార్యదర్శి నికి పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన ఇండియన్ కోస్ట్ గార్డ్ హెలికాప్టర్..




## ఇద్దరు పైలట్లతో సహా ముగ్గురు గల్లంతు

ఇండియన్ కోస్ట్ గార్డ్కు చెందిన హెలికాప్టర్ అరేబియా సముద్రంలో ప్రమాదానికి గురైంది. గుజరాత్లోని పోర్బందర్ తీరంలో అరేబియా సముద్రంలో సహాయం కోసం వెళ్లిన కోస్ట్ గార్డ్ హెలికాప్టర్ సముద్రంలో మునిగిపోయింది. ఈ కారణంగా ఇద్దరు పైలట్లు, ఒక డైవర్తో సహా ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. హెలికాప్టర్లో నలుగురు వ్యక్తులు ఉండగా, అందులో ఒక వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడు. అరేబియా సముద్రంలో హెలికాప్టర్ శకలాలు లభ్యమయ్యాయి. ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డ వ్యక్తి కూడా డైవర్ కాగా, అతని పరిస్థితి నిలకడగా ఉంది.అరేబియా సముద్రంలో చిక్కుకుపోయిన ఓడ నుండి సహాయం కోసం ఇండియన్ కోస్ట్ గార్డ్కు సమాచారం అందింది. దీంతో వెంటనే కోస్ట్ గార్డ్ సిబ్బంది అక్కడికి చేరుకుంది. ఓడలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయచర్యలు చేపట్టారు. ఈ సమయంలో, హెలికాప్టర్ తిరిగి తీరానికి చేరుకునేటప్పుడు ప్రమాదానికి గురైంది. దీంతో ఇద్దరు పైలట్లు, ఒక డైవర్ మునిగిపోయారు. ప్రస్తుతం గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కోస్ట్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్ల కోసం నాలుగు నౌకలు, రెండు విమానాలను మోహరించాయి. త్వరలోనే ఆ ముగ్గురి ఆచూకీ లభించే అవకాశం ఉందని కోస్ట్ గార్డ్ అధికారులు తెలిపారు.ఇండియన్ కోస్ట్ గార్డ్ విడుదల చేసిన ఒక ప్రకటనలో, "ఇండియన్ కోస్ట్ గార్డ్ అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ ఇటీవల గుజరాత్లో తుఫాను వాతావరణంలో 67 మంది ప్రాణాలను రక్షించింది. సోమవారం(సెప్టెంబర్ 2) రాత్రి 11.00 గంటలకు, భారత ఫ్లాగ్డ్ మోటార్ ట్యాంకర్ ఆరేబియా సముద్రంలో చిక్కుకుంది. పోర్ బందర్ తీరానికి 45 కి.మీ దూరంలో సముద్రంలో ఉంది. ఓడ మాస్టర్ సహాయం కోసం అభ్యర్థించారు. తీవ్రంగా గాయపడిన సిబ్బందిని రక్షించి వైద్య చికిత్స కోసం తరలించేందుకు పంపారు. అయితే హెలికాప్టర్ తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుందని" ఇండియన్ కోస్ట్ గార్డ్ పేర్కొంది.



## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రెస్, మీడియా మిత్రులు

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా, చేగుంట మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఆత్మీయ మీడియా మిత్రుడైన చౌదరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపించిన ప్రెస్ అండ్ మీడియా మిత్రులు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు స్టాలిన్ నర్సింలు, అన్నం మహేష్, కొండి శ్రీను, మొజామిల్, రాజు, ప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 25 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎగరానికి 25 వేల రూపాయల అష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. ఏం చేస్తున్నావ్ కొండాపూర్ మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, మండలంలో పత్తి, మొక్కజొన్న, కంది పంటలు పూర్తిగా నష్టపోయినట్లు తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కోరారు. చాలామంది రైతులు నష్టపోయిన పంటలకు వరి పొలాలకు కూడా పరిహారం ఇవ్వాలని పరివాహ ప్రాంతంలో ఉన్నటువంటి వరి పొలాలు బాగా దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులు పెట్టుబడి పెట్టి చేతికందే పంటలకు భారీ వర్షాలతో నష్టపోయారని రైతులకు మేలు చేసే విధంగా ఎకరాకు 25000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# నల్లగొండ జిల్లా కలెక్టర్ కి నోటీసులు



కట్టంగూర్ మండలం బోల్లేపల్లి పరిధిలోని పెరిందేవి గూడెం గ్రామానికి చెందిన ఉబ్బని రాజు గత 4 సంవత్సరాలనుండి నుండి ధరణి పోర్టల్ ద్వారా జిల్లాలోని తహసీల్దార్ లు చేసిన అవినీతి అక్రమాలపై తెలంగాణా రెవెన్యూ మినిస్టర్ ని కలిసి పిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి తేది 17-08-2024 NOTISE NUMBER : 107/OSD/M/REVENUE & H&PR నోటీసును నల్లగొండ జిల్లా కలెక్టర్ కి పంపించారు, వెంటనే విచారణ జరిపించి సంబంధికులపై చర్యలు తీసుకోని, వాటిపై వివరణ కార్యాలయానికి పంపించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉబ్బని రాజు మాట్లాడుతూ నా యొక్క రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# తమ్మర, కోదాడ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం

వాస్తవ తెలంగాణ కోదాడ: కోదాడ,సెప్టెంబర్ 03:మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో మంగళవారం తమ్మర కోదాడ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ చెరువు తెగి ఒక్కసారిగా వరదంతా అంతర్ గంగా వాగులోకి రావడంతో అంతర్ గంగా వాగు పొంగి కూచిపూడి గ్రామమును నీరు చుట్టుముట్టడంతో గ్రామ ప్రజలు నీటి మధ్యలో ఆగిపోయినారు. ఈ నీరు అనుకోకుండా ఒక్కసారిగా వాళ్ళ ఇండ్లలోకి రావడం వలన నిత్యవసరలకు సంబంధించిన వన్నీ పూర్తిగా నీట మునిగిపోవడంతో వాళ్లు తినడానికి తిండి,తాగడానికి నీరు లేక నానా ఇబ్బందులు పడుతుంటే తమ్మర,కోదాడకు చెందిన ఫ్రెండ్స్ కూచిపూడి గ్రామం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నీట మునగడంతో అన్ని రకాలుగా ఎంతో ఇబ్బంది పడుతుంటే మాకెంతో బాధాకరంగా ఉందని వారు అన్నారు. వారికి ఒక పూట అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో తమ్మర,కోదాడ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు



కోదాడ, వాస్తవ తెలంగాణ: కోదాడలోని నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కోదాడ, సూర్యపేట ఖమ్మం, విజయవాడ, వరద బాధితుల కొరకు నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరద బాధితులు త్వరగా నిలదొక్కుకోవాలని దేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటే పాక జానకి యేసయ్య, యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య ఉపాధ్యక్షులు డేవిడ్ రాజారావు, కోఆర్డినేటర్ ఎం సుందర్రావు పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ కోదాడ నియోజకవర్గం సెక్రటరీ రాజేష్ అనంతగిరి మండల అధ్యక్షులు డేనియల్ , హారిగోన్స్ సామ్యూల్ శిబా శాలిని మోజస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నం పాపిరెడ్డి**

కోదాడ, వాస్తవ తెలంగాణ:కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం, ఎర్రవరం గ్రామాలలో గత రెండు రోజులుగా కురిసినటువంటి వర్షాలకు దెబ్బతిన్న పొలాలను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డి పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పొలాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అదేవిధంగా కృషి చేయాలని కోరారు. గత సంవత్సరం వర్షాలు లేక సాగర్ కెనాల్ గాక కాపు వేయలేకపోయిన రైతులు ఈ సంవత్సరం సాగర్ రావటంతో వరి నాట్లేసుకొని ఎంతో ఆనందంగా ఉందా సమయంలో అతి తుఫాను వలన రైతులకు కోతరావడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## ఈ చుక్కల మందుతో కళ్ల జోడు అవసరమే లేదిక..

# ఆమోదించిన భారత ప్రభుత్వం

కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారికి రీడింగ్ గ్లాసెస్‌ను అవసరం లేకుండా సహాయపడే కొత్త కంటి చుక్కల మందుకు భారతదేశ ఔషధ నియంత్రణ సంస్థ ఆమోదం తెలిపింది. ముంబైకి చెందిన ఎంటోడ్ ఫార్మాస్యూటికల్స్ ప్రెస్ బయోపియా చికిత్స కోసం ఈ కొత్త ఐ డ్రాప్స్‌ను తయారు చేసింది. వయసు పెరిగే కొద్దీ మనుషుల్లో ప్రెస్ బయోపియా అనే సమస్య తలెత్తుతుంది. దీని కారణంగా దగ్గరగా ఉన్న వస్తువులను చూడడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇది సాధారణంగా 40వ దశకం మధ్యలో మొదలై 60ల నాటికి తీవ్రంగా పరిణమిస్తుంది. ఈ సమస్యనుఅధిగమించడానికే ప్రెస్వు ఐ డ్రాప్స్ ను ఉత్పత్తి చేశారు. ప్రెస్బియోపియా ఉన్నవారిలో రీడింగ్ గ్లాసెస్ అవసరాన్ని తగ్గించడానికి భారత దేశంలో తయారైన మొట్ట మొదటి చుక్కల మందు ఇదే. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (%జణూజూ%) సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ కమిటీ (%ూజుజ%) ఉత్పత్తిని ముందుగా సిఫార్సు చేసిన తర్వాత %జుచీూణ% ఫార్మాస్యూటికల్స్ డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (%ణజ+×%) నుండి తుది ఆమోదం పొందింది. %జుచీూణ% ఫార్మాస్యూటికల్స్ డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి తుది ఆమోదం పొందింది. తయారీదారులు ఈ ప్రత్యేకమైన సూత్రీకరణ మరియు దాని తయారీ ప్రక్రియ కోసం పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. యాజమాన్య ఫార్ములా కేవలం రీడింగ్ గ్లాసెస్ అవసరాన్ని తొలగించడమే కాకుండా కళ్లను లూబ్రికేట్ చేసే అదనపు ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ కంటి చుక్కల మందు అధునాతన డైనమిక్ బఫర్ సాంకేతికతను కలిగి ఉంటాయి., దీర్ఘకాలిక ఉపయోగం కోసం



స్థిరమైన సమర్థత, భద్రతను నిర్ధారిస్తాయి. ఈ చుక్కలను సంవత్సరాలుగా ఉపయోగించవచ్చు. "%ూతీవంఎబ% ఆమోదం అనేది కంటి వైద్యంలో మరొక ముందడుగు. ప్రిస్బియోపియా ఉన్న రోగులకు, ఈ ఐ డ్రాప్ రీడింగ్ గ్లాసెస్ అవసరం లేకుండా దగ్గరి దృష్టిని పెంచే నాన్-ఇన్వాసివ్ ఎంపికను అందిస్తుంది. ఇది రోజువారీ జీవితాన్ని, ఉత్పాదకతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. %ూతీవంఎబ% సమీప దృష్టిని మెరుగుపరచడానికి నాన్-ఇన్వాసివ్ ఎంపికను అందిస్తుంది. 40 ఏళ్లు పైబడిన వారికి ఇది చాలా మంచి ఔషధం. అని డాక్టర్ ధనంజయ్ బఖ్లే ప్రెస్వు క్లినికల్ సంభావ్యత గురించి చెప్పుకొచ్చారు.

# ఫిల్మ్‌బిఇండస్ట్రీ కి తెలంగాణ లో వరదలు, ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం కనబడకపోవడం బాధాకరం ఖభద్దార్ వైజయంతి మూవీస్

జెట్టి శివ ప్రసాద్ యాదవ్ నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గడిచిన కొన్ని రోజులుగా భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం అవుతుంది ఖమ్మం లో మరియు కోదాడ లో దాదాపుగా 16 మంది చనిపోయారు వరద భీభత్సానికిచాలామంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారు దాదాపుగా లక్ష ఎకరాల్లో పంట నష్టం అయింది ప్రధాన రహదారుల్లో రాకపోకలు స్థంభించాయి ప్రజలు నిరాశ్రయులై రోడ్డున పడ్డారు ఈ వరదల పట్ల సినిమా ఇండస్ట్రీ తెలంగాణ పై చూపుతున్న వివక్షత క్షమించరానిది వైజయంతి మూవీస్ సంస్థ 25 లక్షలు ఆంధ్ర %జవీ% సహాయనిదికి ఇచ్చినట్లు ప్రకటించింది వారికి ఇవ్వడాన్ని మేము తప్పు పట్టడం లేదు కానీ తెలంగాణ వరదల పట్ల మీ వైఖరీ ఏమిటి, తెలంగాణ సంపదను కొల్లగొట్టి, స్టూడియోల పేరుతో ఆంధ్రపెత్తందారులు ప్రభుత్వ భూమిని తక్కువ ధరకు లీజుకి తీసుకుని లక్షల కోట్లు సంపాదించుకున్నారు, ఇది చాలదు అన్నట్లుగా అక్రమ నిర్మాణాలు కూడా చేపట్టారు . కొంతమంది సినీ పరిశ్రమ వాళ్లు ప్రజలు ఆదుకోవడానికి %్యూ% సిఎం సహాయ నిధి కి డబ్బులు ఇస్తున్నారు సంతోషం. గతంలో కూడ హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు వైజాగ్ కి కోట్ల రూపాయలు ఇచ్చారు కానీ హైదరాబాద్ లో వరదలు వచ్చినప్పుడు సినిమా ఇండస్ట్రీ వాళ్ళు కనీసం ఎవరు స్పందించలేదు..తెలంగాణ సంపద కొల్లగొట్టి లక్షల కోట్లు సంపాదిస్తారు కానీ విపత్తు కాలంలో తెలంగాణకు మాత్రం సహాయం చేయరు? అందుకే మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము. సినీ ఇండస్ట్రీ స్పందించి తెలంగాణ వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయాలి వైజయంతి మూవీస్ కి 24 గంటలు టైమ్ ఇస్తున్నాము వారు స్పందించి వివక్షత చూపిన%శీ%దుకు క్షమాపణలు చెప్పి తెలంగాణ కి ఆర్థిక సహాయం చేయాలి. లేకపోతే వైజయంతి మూవీస్ ఆఫీసు



ముట్టడి చేస్తాము. అదే విధంగా తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ వారు స్పందించి ఆర్థిక సహాయం చేయాలి ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ పై వివక్షత చూపరాదు ఫిల్మ్ ఇండస్ట్రీ స్పందించాలి లేనిచో అన్ని స్టూడియోలను ముట్టడిస్తాం

# మునగాకు చేసే మేలు తెలిస్తే.. తినకుండా ఉండనే ఉండరు..!

మనకు ప్రకృతి ఎన్నో విధాలుగా సాయపడుతుంది. ప్రకృతిసిద్ధంగా లభించే చెట్ల ద్వారా మనకు ఆహారంతోపాటు ఔషధాలు కూడా



మెండుగా లభిస్తాయి. ఆహారంగా ఉపయోగపడే కొన్ని మొక్కలు మన ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. అలాంటి వాటిలో మునగ కూడా ఒకటి. మునగాకు (%వీశీతీఱఅస్త్రు శ్రీమఖవం%) ను ఆకు కూరగానో, పప్పులో కలెగూరగానో లేదంటే పచ్చడిగానో చేసుకుని తినడంవల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. మరి మునగాకుతో కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో చూద్దాం. వర్షాకాలంలో మునగాకును ఎక్కువగా వాడటంవల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. అంతేగాక ఈ కాలంలో తరచుగా వచ్చే జలుబు, దగ్గులాంటి ఇబ్బందుల నుంచి కూడా బయటపడవచ్చు.

పాలకూరతో పోలిస్తే మునగాకులో మూడు రెట్లు ఎక్కువగా ఐరన్ ఉంటుంది. అరటిపండు కంటే ఏడు రెట్లు ఎక్కువగా మెగ్నీషియం లభిస్తుంది. పాలల్లో కంటే రెండు రెట్లు ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి. ఈ ఇనుము, మెగ్నీషియం మనల్ని త్వరగా అలసటకు గురికాకుండా చేస్తాయి మునగాకులో ఎక్కువగా ఉండే పీచువల్ల కాస్త తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల మునగాకును నిత్యం వాడటంవల్ల అతిగా తినడం అనే సమస్య తీరుతుంది. మునగాకులో ఉండే క్లోరోజనిక్ ఆమ్లం కొవ్వును కరిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సాయపడుతుంది.

మునగలోని విటమిన్-ఎ చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మునగాకులోని అమైనో ఆమ్లాలు ప్రొటీన్ ఉత్పత్తికి తోడ్పతాయి. ఈ ప్రొటీన్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. కడుపులోని పుండ్లు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది.

# గుండె ఆరోగ్యానికి మేలు చేసే బ్రోకోలితో ఎన్ని లాభాలో.. వానాకాలంలో తప్పక తీసుకోవాలి



బ్రోకోలి చూసేందుకు కాలీఫ్లవర్ లాగా ఉంటుంది. ఆకుపచ్చగా ఉండే బ్రోకలీ కాలీఫ్లవర్ జాతిలో ఓ ప్రత్యేకమైన కూరగాయల రకం. గతంలో ఇవి విదేశాలలో మాత్రమే లభ్యమయ్యేవి. కానీ ప్రస్తుతం మన దేశంలో కూడా వీటిని పండిస్తున్నారు. ఈ కూరగాయ వివిధ రకాల విటమిన్లు, కాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలతో నిండి ఉంటుంది. బ్రకోలీ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం. బ్రోకలీలో ఫైబర్, పొటాషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇది హృదయ ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. పొటాషియం రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు మంటను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. బ్రోకలీలో ఫైబర్, పొటాషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇది హృదయ ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. పొటాషియం రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు మంటను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. బ్రోకలీలో గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది శరీర నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సమ్మేళనం కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. ఇది టాక్సిన్స్, హానికరమైన పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఈ పదార్థాలన్నీ మొత్తం ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతాయి. కాల్షియం అనేది ఎముక కణజాలం ప్రాథమిక బిల్డింగ్ బ్లాక్. అయితే ఇందులోని విటమిన్ %ఖ% కాల్షియంను గ్రహించడంలో సహాయపడుతుంది. మెగ్నీషియం ఎముక సాంద్రతను పెంచుతుంది.

# విద్యారంగంపై నిర్లక్ష్యం చూపుతున్న ప్రభుత్వం ఏబీవీపీ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏబీవీపీ సంగారెడ్డి నగర కార్యదర్శి మహేష్ అన్నారు. సంగారెడ్డి లోని సంఘ భవనంలో కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వవలసిన ఉపకార వేతనాలు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువుకునే విద్యార్థులపై చిన్నచూపు చూపిస్తున్న ప్రభుత్వంపై అసాధారణ వ్యక్తం చేశారు. నీటి విద్యార్థులే రేపటి పౌరులు అని చెప్పుకునే రాజకీయ నాయకులు విద్యారంగంపై నిర్లక్ష్యం చెబుతున్నారని ఇలాంటి ధోరణి ఉండకూడదని విద్యార్థుల పట్ల ఎంతో కృషితో పట్టుదలతో ఉన్నటువంటి విద్యార్థులకు ముందు చూపు చూపించాలని ఆయన తెలిపారు. ఎక్కడెక్కడో కడుతున్న పాఠశాలకు అనుమతులు ఇస్తారు కానీ చదువుకునే విద్యార్థులకు నిర్లక్ష్యంగా ఉపకార వేతనాలు ఆపివేయడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. పాఠశాలలలో వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు, అలాగే హాస్టల్లో చదువుతున్నటువంటి వసతులను కూడా మెరుగుపరచాలని తెలిపారు. హాస్టల్లో అయితే విద్యార్థులకు కనీస




వసతులు కూడా కరువయ్యాయి , పాఠశాలలో బాత్రూంలో గాని హాస్టల్లో బాత్రూంలో గానీ లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులపై నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులకు అందవలసిన విత్తనాలు అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆస్తులు కన్వీనర్ తానాజీ, కార్యాలయ కార్యదర్శి నికి పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794